# ఓటుతో ఆశీర్వదిస్తే మరింత సేవ చేస్తాం



మంథని : పుట్ట మధుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్మన్ శైలజ, బీఆర్ఎస్ నాయకులు

- మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించండి
- మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

మంథని, నవంబర్ 22: ఎన్నో ఏళ్ల పాటు అభివృద్ధిలో వెనుకబడి పోయిన మంథని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేసిన గొప్ప వేసింది పుట్ట మధూకరే అని అని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తరపున పట్టణంలో బుధవారం ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు ఓటు వేసి ఆశీర్వదిస్తే మరింత సేవ చేస్తామని తెలిపారు. 11వ వార్డులో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు పుట్ట మధూకర్ చేస్తున్న సేవలను వివరించారు. 40 ఏళ్ల పాటు ఈ ప్రాంతం నుంచి కాంగ్రెస్ నాయకులు పాలించినా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కేవలం 9 ఏళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎవరూ ఊహించిన విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందన్నారు. 2014 లో ఎమ్మెల్యేగా ఎన్నికైన పుట్ట మధూకర్ ఈ ప్రాంత సమస్యలను సీఎం కేసీఆర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని చెప్పారు. 2018 లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అధికారాన్ని అనుభవించారే తప్ప ఒక్క రోజూ ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయలేదన్నారు. ఓడినా.. గెలిచినా.. ఈ ప్రాంత ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని భావించి పుట్ట మధూకర్ జడ్పీ చైర్మన్‌గా నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపిస్తే పాలకులుగా కాకుండా సేవలకులుగా పని చేస్తామని విన్నవించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, వీకే.రవి, నక్క నాగేంద్ర శంకర్, కొట్టె పద్మ రమేశ్, గొబ్బూరి వంశీ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి..**

మంథని రూరల్, నవంబర్ 22: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ కోరారు. మండలంలోని బిట్టుపల్లి, గద్దలపల్లి, గోపాల్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులతో ఎన్నికల ప్రచారం చేశారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం నింపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పోగుల సదానందం, పిట్టల సమ్మయ్య, బుద్ధార్థి రవి, సుజాత తిరుపతి, రాజయ్య, కెక్కర్ల సునీత, శ్రీనివాస్, అశోక్‌లు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కే సమాజ్‌వాదీ పార్టీ మద్దతు**

కమాన్‌పూర్, నవంబర్ 22: రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న బీఆర్ఎస్‌కు తమ పార్టీ మద్దతు ఇస్తున్నదని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ వెల్లడించారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ విజన్ కలిగిన నేత అని కొనియాడారు. అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని ప్రశంసించారు. అలాంటి వ్యక్తి మరోమారు సీఎం అయితే రాష్ట్రానికి మరో అదృష్టంగా భావించా లన్నారు. బీసీ బిడ్డ పుట్ట మధును మంథని నియోజకవర్గ బీసీలంతా ఏకమై గెలిపించు కోవాలని కోరారు. నాయకులు తాత సదానందం, వెంకటరమణ, తంగెళ్ల శ్రీనివాస్, సంతోష్, రమేష్, రవి, సురేశ్, కుమారస్వామి పాల్గొన్నారు.



మంథని రూరల్ : వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు




కమాన్‌పూర్ : మాట్లాడుతున్న సమాజ్‌వాది పార్టీ నాయకులు



పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లను చూపుతున్న ఆర్వో హనుమా నాయక్

# పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

మంథని, నవంబర్ 22: పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని మంథని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ కోరారు. స్థానిక ఆర్వో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు సంబంధించిన నాయకులకు ఖాళీగా ఉన్న పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లను చూపించడంతో పాటు వారి సమక్షంలోనే సీల్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 29 వరకు వినియోగించుకోవాలని ఆయన కోరారు. పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నాగరాజు, మీడియా సెల్ నోడల్ అధికారి తూము రవీందర్, డిప్యూటీ తహసీల్దార్లు మానస, రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఓటు గోప్యత పాటించేలా పటిష్ట చర్యలు

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్
- ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియ పరిశీలన

కమాన్ పూర్/ రామగిరి, నవంబర్ 22: కమాన్‌పూర్ మండలం సిద్దిపల్లిలో, రామగిరి మండలం బుధవారంపేటలో ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కమాన్‌పూర్ మండలం సిద్దిపల్లిలో పోలింగ్ కేంద్రం 49 పరిధిలో, రామగిరి మండలంలోని బుధవారంపేట పోలింగ్ కేంద్రం 284 పరిధిలో ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియను పరిశీలించారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు అందించామని, వారి ఏజెంట్లు సైతం బృందాలతో ఇంటికి వెళ్లవచ్చని చెప్పారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన వారికి భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. జిల్లాలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారి కోసం ప్రత్యేక ఎన్నికల బృందాలను ఏర్పాటు చేసి ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నామని వివరించారు. పోలింగ్ సమయంలో ఓటరుకు గోప్యత ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఏ మోహన్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీవో శేషయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'పుట్ట మధుకు వస్తున్న ఆదరణ చూడలేకనే దాడులు'



ముత్తారం : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం, నవంబర్ 22: మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు వస్తున్న ఆదరణను చూడలేకనే కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఎంపీపీ జక్కుల ముత్తయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు. మంగళవారం రాత్రి మహాముత్తారం మండలం మీనాజీపేటలో ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన సర్పంచ్ సిరికొండ బక్కారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు డబ్బులను పంచేందుకు తీసుకెళ్తుండగా మహాముత్తారం మాజీ జడ్పీటీసీ మందల రాజిరెడ్డి అడ్డుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఒక్కసారిగా రాజిరెడ్డిపై కత్తులతో దాడి చేశారని ఆరోపించారు. దాడి చేయడమే కాకుండా మంథనిలో బీఆర్ఎస్ నాయకులపై దాడి చేయాలని బక్కారావు కాంగ్రెస్ నాయకులను ఆదేశించినట్టు ఉన్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యిందన్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మంథనిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే పరిస్థితి ఇంకెలా ఉంటుందో మంథని ప్రజలే ఆలోచన చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకుడిపై జరిగిన దాడిని పార్టీ పక్షాన ఖండించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి, సర్పంచ్‌లు తుంగాణి సమ్మయ్య, వేల్పూరి సంపత్ రావు, గాదం స్రవంతి శ్రీనివాస్, ఉప్పు సుగుణ శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామగళ్ల మధుకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి రావుల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు బియ్యాని రాజు, ఏఎంసీ డైరెక్టర్లు పప్పు చంద్రమౌళి, ఇల్లందుల అశోక్, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, ఆర్‌బీఎస్ డైరెక్టర్ ఎర్రబెల్లి పాపారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నాంసాని సమ్మయ్య, ఏపీఏసీఎస్ మాజీ చైర్మన్ గట్టు రమేశ్, ఓడేడ్ , ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల రమేశ్, అలువోజు రవీందర్, బీఆర్ఎస్ నాయకులు అయిత రాజు,రవీందర్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ శ్రేణుల నిరసన**

కమాన్‌పూర్, నవంబర్ 22: మహాముత్తారం మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డిపై భౌతికదాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ గూండాగిరి నశించాలంటూ కమాన్‌పూర్ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీ నాయకుడిపై దాడి చేయిండం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తప్పుడు విధానాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



కమాన్‌పూర్ : నిరసన తెలుపతున్న నాయకులు

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

రామగిరి, నవంబర్ 22 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బేగంపేటలో బుధవారం ఎస్సై కటికే రవి ప్రసాద్ ఎన్నికల నియమావళిపై రాజకీయ నాయకులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాంతియుత వాతావరణంలో జరిగేలా సహకరించాలని కోరారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణక అందరు సహకరించాలని కోరారు. ఎవరికైనా అసాంఘిక కార్యకలాపాల పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే తెలుపాలని కోరారు.